

# బ్రతికి చచ్చిన మనిషి

— విజయార్క

అరవయ్యేళ్ళ వయసులో కూడా ఆనందవర్ధనానికి మండుటెండలో ఆ ఆఫీసుకు రాక తప్పలేదు. ఆరునెలల అస్వస్థత తర్వాత కొద్దిగా కోలుకొని, చితికిపోయిన ఆర్థిక పరిస్థితిని మళ్ళీ పుంజుకునేలా చేసుకోవడానికి, ఆగిపోయిన తన పెన్షన్ డబ్బును అందుకోవడానికి ఆ ఆఫీసులోకి అడుగుపెట్టాడు.

ఆనందవర్ధనం ఒంటరివాడు. పిల్లాపీచూ లేరు. భార్య ఈ మధ్యనే చనిపోయింది. రిటైరయ్యాక తనకున్న ఓ చిన్న పెంకుటింట్లోనే కాలం గడుపుతున్నాడు.

చేతులు చాపే అలవాటులేని ఆనందవర్ధనం పైసంపాదన లేకపోవడంతో, సాదాసీదాగా శేషజీవితం గడపాల్సి వచ్చింది.

అతనికి పెన్షన్ డబ్బులే ఆధారం. అనుకోకుండా ఆరునెలలక్రితం అనారోగ్యం వల్ల మంచం దిగేపాటి ఓపిక కూడా లేకపోడంతో పెన్షన్ అందుకోలేకపోయాడు. ఇప్పుడు కొద్దిగా తేరుకొని ఆ ఆఫీసులోకి అడుగుపెట్టాడు.

"నమస్కారం సార్.. నా పేరు ఆనందవర్ధనం. ఆరునెలలుగా అనారోగ్యంగా ఉండి, మంచం దిగలేని స్థితిలో ఉండిపోయాను. పెన్షన్ డబ్బు కోసం..."

క్లర్క్ అతని వైపు చూసి... "కాసేపలా కూచోండి" అన్నాడు. "నేను చాలా ఇబ్బందుల్లో ఉన్నాను. ఇన్నాళ్ళు ఇంట్లో ఉన్న చిన్నా చితక సామాను కూడా అమ్మాల్సి వచ్చింది" ఆనందవర్ధనం తన గోడు చెప్పుకున్నాడు.

"చూస్తానని చెప్పానుగా.." అన్నాడా క్లర్క్ అసహనంగా. హాయిగా యథాప్రకారం తాను నిద్రపోవాల్సిన సమయంలో ఆనందవర్ధనం వచ్చినందుకు కలిగిన కోపమో, అతని వల్ల తమకే ఉపయోగం ఉండదన్న నమ్మకమో.. కానీ ఆ క్లర్క్ చిటపటలాడిపోతున్నాడు.

అయినా ఆనందవర్ధనం ఎన్ని విమర్శలొచ్చినా 'ఐడోంట్‌కేర్" టైపులో ఉండే రాజకీయవేత్తలా స్థిరంగా ఉన్నాడు. ఓ గంట గడిచింది. ఆనందవర్ధనానికి నాలుక పిడచకట్టుకుపోయినట్టు అనిపించింది. అప్పుడు పిలిచాడు క్లర్క్. ఆశగా వెళ్ళాడు ఆనందర్ధనం.

"మీరు చనిపోయి ఎన్ని నెలలు అయింది?" క్లర్క్ అడిగాడు. ఆశ్చర్యపోవడం ఆనందవర్ధనం వంతయింది.

"అదేంటి సార్. మీరు అనారోగ్యం పాలయి ఎన్నినెలలు అయిందంటే చెప్పగల్ను... కానీ.. ఎదురుగా కనిపిస్తూ... నేను చనిపోయానని... అదీ ఎన్ని నెలలు అయ్యిందని అడుగుతున్నారు?"

"రికార్డులో అలా ఉంది మరి... ఆరు నెలల క్రితం మీరు అనారోగ్యంతో చనిపోయారు".

"మరి మీ కళ్ళముందు ఉన్న నేను."

"మీరు చనిపోయారు, నేను ఏం చేయగలను?"

అనందవర్ధనానికి అనుమానం వచ్చింది. తాను నిజంగా చనిపోయాడా? అని అతని సందిగ్ధం చూసి, "మీరు ఓ పనిచేయండి... మా సెక్షన్ ఇన్‌చార్జిని కలవండి... మీరు చనిపో

లేదని అతన్ని నమ్మించగలిగితే ప్రయోజనం ఉండొచ్చు..." చెప్పాడు క్లర్క్.

మళ్ళీ ఆనందవర్ధనంలో చిన్న ఆశ. అతను సెక్షన్—ఇన్—చార్జీ సీటు దగ్గరకి వెళ్ళాడు.

* * *

"మీరెలా చనిపోయారు?" అతని ఫైలు చూసి, అందులో అతను చనిపోయాడన్న విషయం చదివి అడిగాడు ఎంక్వయిరీ చేస్తున్నట్టు సెక్షన్ ఇన్—చార్జి.

"నేను చనిపోవడమేమిటి సార్.. మీ కళ్ళ ముందే ఉన్నాను. కావాలంటే నా కాళ్ళు కూడా చూడండి" ఆనందవర్ధనం అన్నాడు అతడిని ఎలాగైనా నమ్మించాలనే ప్రయత్నంలో...

"అంటే మీరు చావలేదని నన్ను నమ్మమంటారు?" సెక్షన్ ఇన్‌చార్జీ అడిగారు. ఆ వయసులో కూడా ఆనందవర్ధనానికి వళ్ళు మండి, సెక్షన్ ఇన్‌చార్జీ చెంపలు చెళ్ళు చెళ్ళుమని వాయించాలనిపించింది.

"నేను చావకుండా, చచ్చానని చెబితే ఎలా సార్?" తప్పనిసరిగా బ్రతిమిలాడే ధోరణిలో అడిగాడు ఆనందవర్ధనం.

"మాకు రికార్డులు ముఖ్యం. పైగా మీకు ఆరు నెలల పెన్షన్ బకాయి ఉన్నాం.. పెద్దమొత్తం వస్తుందనుకోండి.." చేతులు నలుపుకుంటూ అన్నాడు.

అతని అంతరంగం అర్థమవలేదు ఆనందవర్ధనానికి. "పోనీ మీపై ఆఫీసర్‌గారిని కలవనా?" ఆశగా అడిగాడు.

సెక్షన్ ఇన్‌చార్జీకి వళ్ళుమండింది.

ఏదో సర్దుబాటు చేసుకుందామంటే, తనకు మరొకరిని పోటీగా తీసుకువస్తాడా, అనుకున్నాడు పైకి మాత్రం ఏమి అనలేక " సరే అయితే ఓసారి మా ఆఫీసర్‌గారిని కలవండి.." అన్నాడు కోపంగా.. ఏమనలేక!

* * *

ఆ ఆఫీసర్‌గారు ఆనందవర్ధనం వంక కిందికి, మీదికి ఎగాదిగా చూసి "అరెరె... చనిపోయినా మీరు మాకు స్పష్టంగా కనిపిస్తున్నారు...?" అన్నాడు. అది జోకయినట్టు నవ్వి.

"నేను నిజంగా చచ్చిపోలేదు సార్... నిక్షేపంగా బ్రతికేఉన్నాను... నా పెన్షన్ డబ్బులు నాకిప్పిస్తే మీకు రుణపడి ఉంటాను" చేతులు జోడించి అన్నాడు.

"అలా రుణపడి ఉంటే, మా రుణం ఎలా తీరుతుంది." ఆఫీసర్ తెలివిగా మాట్లాడాడు.

కానీ, ఇలాంటి డబుల్‌మీనింగులు తెలియని ఆనందవర్ధనం ఇంకా ఆఫీసర్‌ని రిక్వెస్ట్ చేస్తూనే ఉన్నాడు.

చివరాఖరికి ఆఫీసర్ గారికి చిర్రెత్తుకొచ్చి.. "మీరు బ్రతికిఉన్నట్టు ప్రూవ్ చేసుకుంటే తప్ప మేమేం చేయలేము"ని చేతులెత్తేశాడు.

* * *

ఆనందవర్ధనం పాట్లు అలా మొదలయ్యాయి.

తను బ్రతికిఉన్నట్టు నిరూపించుకునే ప్రయత్నంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కలెక్టరాఫీసు చుట్టూ తిరగలేక, తాను బ్రతికే ఉన్నానని నిరూపించుకోలేక...

ఆనందవర్ధనానికి నవ్వొచ్చింది. తను బ్రతికుండీ, బ్రతికిఉన్నానని నిరూపించుకోవాల్సి రావడం... అప్పుడే అతనికి కొన్ని నగ్నసత్యాలు కూడా తెలిసాయి.

ఉత్తరప్రదేశ్‌లో చాలామంది రికార్డుల్లో చచ్చిపోయారని, వాస్తవానికి బ్రతికేవుండి, తాము చచ్చిపోలేదని నిరూపించుకోవడానికి కోర్టుల చుట్టూ, కలెక్టరాఫీసుల చుట్టూ తిరుగుతున్నారని... లాల్‌బిహారీ అనే వ్యక్తి ఇలాగే రికార్డుల్లో చచ్చి, తాను నిజానికి చావలేదని నిరూపించుకోవడానికి ఎన్నో పాట్లు పడి, చివరికి హైకోర్టు పుణ్యమాని, హైకోర్టు అతను బ్రతికే ఉన్నాడని చెప్పడంతో అప్పుడు మరోసారి రికార్డుల్లో బ్రతికాడు.

తన పోరాటానికి చిహ్నంగా తన పేరులో 'మృతక్' అనే మాటను చేర్చుకుని, ఇలా మరణించినట్లు రికార్డుల్లోకి ఎక్కుతున్న వారి సంఘాన్ని ప్రారంభించి "అఖిల భారత జీవన్మృతుల సంఘం" అని పేరు కూడా పెట్టాడట.

* * *

తాను బ్రతికేవున్నట్టు కలెక్టరేట్ చుట్టూ తిరిగి తిరిగీ, తన ఇంట్లో మిగిలిఉన్న ఒక్కో వస్తువును అమ్మకాలకు తరలిస్తుండగా, అతనికి అప్పుడు జ్ఞానోదయమైంది.

వెంటనే క్లర్క్‌ను కలుసుకుని ఓ బాక్స్ అందించాడు .అందులో బ్రాందీ బాటిల్ ఉంది. సెక్షన్ ఇన్‌చార్జీకి చికెన్ సిక్స్‌టీఫైవ్ పార్టీ అరేంజ్ చేశాడు. ఆఫీసర్‌కు నజరానా అందించాడు.

* * *

ఆరోజు మొదలు ఆనందవర్ధనానికి కొత్తరకం కష్టాలు మొదలయ్యాయి. ఆనందవర్ధనం ఫైలు వెంటనే క్లియర్ చేసి అతను బ్రతికే ఉన్నాడని ఫైలు తయారు చేస్తే, ఆనందవర్ధనం నుంచి మరే కాంట్రిబ్యూషను ఉండదు.

అందుకే కొంతకాలం ఆ ఫైలును పెండింగ్‌లో పెడుతూ, అతను బ్రతికే ఉన్నట్టుగా నిరూపించుకునేప్రయత్నం చేయమని చెబుతూ, రోజు రాత్రిపూట ఆఫీసర్‌గారి ఇంట్లో డాబా మీద మందు పార్టీ అరేంజ్ చేయమని హుకూం జారీ చేశారు.

వాళ్ళుచెప్పినట్టు చేయక తప్పలేదు

## మరో 'లేట్' కమ్మర్!

ఇంతకాలం గోవింద సెట్లోకి లేటుగా వచ్చాడనో, మరొకరనో చదువుకునేవాళ్ళం. కాని ఇప్పుడు రాకీసింగ్—అదేనండీ మిస్టర్ 'మాచిస్' చంద్రచూడ్‌సింగ్ గురించి చదువుకోవలసివస్తుంది. ఏమిటయ్యా సంగతీ అంటే



—మన్సూర్ అలీ ఖాన్ తీస్తున్న 'జోష్' చిత్రంలో షారుఖ్ ఖాన్, ఐశ్వర్యారాయ్ లతోపాటు రాకీ కూడా నటిస్తున్నాడు. కుందన్‌షా చిత్రం 'క్యాఏహీ ప్యార్ హై?' (ప్రేమంటే ఇదేనా?) షూటింగ్‌తో ఆలస్యమై అలా వచ్చాడట. ఎంతోసేపు ఎదురుచూసి చూసి, చివరికి ప్యాక్‌అప్ చెప్పేసమయంలో వచ్చాట్ట. అసలే ఆలస్యం పైగా, థాణే నుంచి జుహూకు వచ్చేదారిలో ట్రాఫిక్ జామ్ అయిపోయిందన్నాడు. ఎలాగోలా షూటింగ్ జరిపారట కానీ, పాపం, చూడ్ కేమైందో! మంచి చిత్రాల్లో నటించే అవకాశాలు పోగొట్టుకుంటాడా ఏమిటి?

## ప్రేమే నేరమౌనా?



"నేను అంతర్ముఖుణ్ణి. అందువల్ల నా సొంత విషయాల్లో ఎవరైనా కల్పించుకోవడం సహించను ! అందుకే నా విషయాలేవీ ఎవ్వరికీ చెప్పను. సెలిబ్రిటీ అనగానే తమ జీవితాలను అందరిముందూ తెరిచిన పుస్తకాల్లా ఉంచాల్సిన అవసరం లేదు ! సినిమాల పరంగా నేను నా పాత్రలను ప్రదర్శిస్తున్నానేకానీ, అక్షయ్ కుమార్‌ను కాదు. ఓ నటుడికి కూడా మానవత్వం ఉంటుందని మరిచిపోయే జర్నలిస్టు మీట్ నాకు అసహ్యం ! ఓ వేలు మాకేసి చూపుతున్నప్పుడు తక్కిన మూడువేళ్ళూ తమకేసి చూపుతాయని వాళ్ళు గ్రహించాలి. హద్దులు మీరి ప్రశ్నలడిగినా నేనెంతో అదుపులో ఉండి ఓర్పుతో సమాధానాలు చెబుతాను... ప్రేమించడం నేరమంటారా ?" అని అడుగుతున్నాడు అక్కీ అక్షయ్ కుమార్. ఏమంటాం ?

ఆనందవర్ధనానికి.తన పెన్షన్ తాలూకు భవిష్యత్తు వాళ్ళచేతుల్లో ఉంది. తీరా తాను బ్రతికి వున్నట్టు నిరూపించుకున్నా, రికార్డుల్లో ఆ విషయం చేర్చడానికి వాళ్ళు చాలా సమయం తీసుకోవచ్చు. అందుకే వాళ్ళకు రోజూ మందుతో విందు చేయడానికి సిద్ధపడ్డాడు ఆనందవర్ధనం!

* * *

డాబా మీద ఆ ముగ్గురూ కూచున్నారు. ఒకరు క్లర్క్, మరొకరు సెక్షన్ ఇన్‌చార్జీ, ఇంకొకరు ఆఫీసర్. ఆఫీసులో సీట్లు తేడా ఉన్నా, హోదాల్లో డిఫరెన్సులున్నా, మందు దగ్గర, లంచాలు పంచుకోవడం దగ్గర వాళ్ళు ఒక్కటే!

గ్లాసుల్లో విస్కీ, ప్లేటులో చికెన్ సిక్స్‌టీఫైవ్ ముక్క, పక్కనే సోడా సీసా... త్రిబుల్‌ఫైవ్ సిగరెట్లూ...

ఆనందవర్ధనం డబ్బుతో వాళ్ళు ఎంజాయ్ చేస్తున్నారు. "ఇదిగో క్లర్కూ... మన రికార్డుల్లో ఇంకా ఎంతమంది చచ్చిపోయారు?

"నలుగురైదుగురు ఉంటార్సార్..." చికెన్ ముక్క నములుతూ చెప్పాడు.

"హమ్మయ్య... మనం బ్రతికిపోయాం" సెక్షన్ ఇన్‌ఛార్జీ నవ్వుతున్నాడు.

"వాళ్ళు చచ్చిమనల్ని ఇలా పార్టీతో బ్రతికిస్తున్నారు" ఆఫీసర్‌గారి మొహంలో క్రూరమైన నవ్వు. ఎదుటి వ్యక్తి అవసరాలను, తనకు అనుగుణంగా మార్చుకుంటున్నామన్న శాడిస్టు ఆనందమది.

* * *

ఆనందవర్ధనం ఇల్లు ఇప్పుడు బోసిగా ఉంది. ఒక్కో వస్తువుకు రెక్కలొచ్చి ఎగిరిపోతున్నాయి.

తనకు పెన్షన్ రావాలంటే తాను బ్రతికే ఉన్నట్టు నిరూపించుకోవాలి. తనలా నిరూపించుకోవాలంటే ఓ పక్క కలెక్టరేట్ చుట్టూ తిరిగి, మరో పక్క క్లర్క్‌ను, ఇన్‌ఛార్జీని, ఆఫీసర్‌ను రోజూ సంతృప్తి పరచి...

అసలు తాను నిజంగా బ్రతికే ఉన్నాడా అన్న ఆలోచన వచ్చింది ఆనందవర్ధనానికి.

* * *

డాబా మీద ముగ్గురు అసహనంగా తిరుగుతున్నారు. "ఏంటిది... వారం రోజులుగా ఆ మనిషి జాడ లేదు. మనకు మందు లేదు. మన గురించి అతగాడు ఏమనుకుంటున్నాడు..." కోపంగా చిందులేస్తున్నాడు ఆఫీసర్.

"అదే నాకు అంతుపట్టడంలేదార్సార్. రోజూ మన ఆఫీసు చుట్టూ తిరిగి, సాయంత్రమయ్యేసరికి, మందూ, ఫుడ్డూ పట్టుకువచ్చే అతగాడు వారం రోజులుగా పత్తా లేడు" సెక్షన్ ఇన్‌చార్జీ నసిగాడు.

"ఓసారి ఇంటి వరకూ వెళ్ళి విషయమేమిటో కనుక్కుందామా... మందులేకపోతే నాకు ప్రాణం నిలవడంలేదార్సార్..." క్లర్క్ మొహం మీదే చెప్పేశాడు.

వారంరోజులుగా ఆనందవర్ధనం వాళ్ళకి కనిపించడంలేదు. అటు ఆఫీసుకు రావడం లేదు. ఇటు వీళ్ళకి మందు పార్టీ ఇవ్వడం లేదు. ఈ మిష్టరీ వాళ్ళని పిచ్చెక్కిస్తుంది. అదీగాక అలవాటయిన ప్రాణం. రోజూ ఠంచన్‌గా ఆ టైంకు ఆనందవర్ధనం గుర్తుకొస్తున్నాడు.

మరో రెండురోజులు గడిచింది. ఈ టెన్షన్ భరించలేకపోతున్నారు.

* * *

సరిగ్గా ఆవేల్టికి పదిరోజులు. ఆనందవర్ధనం వాళ్ళకి కనిపించక!

డాబా మీద కుర్చీల్లో కూచున్నారు. టీపాయ్ మీద ఉండాల్సిన మందు సీసాలు లేవు. సొంత డబ్బులతో తాగే అలవాటూ లేదు. ముగ్గురూ మందు తాగకున్నా, తాగినంత నిషాలో ఉండిపోయారు.

సరిగ్గా అప్పుడు వచ్చాడు ఆనందవర్ధనం. అందరూ అతనివైపు కోపంగా చూశారు.

"ఇన్నాళ్ళూ ఏమయ్యారు? అతని చేతిలో ఉన్న మందు సీసాలూ, పాకెట్స్ వంక చూస్తూ కోపంగా అడిగారు ఒకేసారి.

"అసలు... ఇవ్వాళ చూసి. రికార్డుల్లో ఉన్న విధంగా చనిపోయావని ఫైల్ క్లోజ్ చేద్దామనుకున్నాం... ఆఫీసర్ కోపంగా అన్నాడు. మందు బాటిల్ విప్పి, గ్లాసులోకి ఒంపి, ఆ తర్వాత నోట్లోకి చేర్చుకుని ముగ్గురూ తాగడంలో నిమగ్నమయ్యారు.

అప్పటి వరకూ మౌనంగా ఉన్న ఆనందవర్ధనం గొంతు విప్పాడు. ఆ గొంతు గమ్మత్తుగా ఉంది. ఏవో లోకాలనుంచి వినిపిస్తున్నట్టుగా ఉంది.

"ఆ అవసరం మీకిక లేదు. నేను బ్రతికిఉన్నానని నమ్మించుకోవాల్సిన అవసరమూ, అగత్యమూ లేదు. నేను నిజంగానే చనిపోయాను. ఈ వేల్టికి పదిరోజులయింది. ఈ రోజు నా దశమదినకర్మ... అది మీరే జరిపించాలి.

మిమ్మల్ని మేపలేక, హాయిగా చనిపోవడమే ఉత్తమమనుకొని పురుగుల మందు తాగేను... నేను చచ్చిపోయానని మీకు చెప్పడానికే వచ్చాను. అన్నట్టు మీరు తాగేది విస్కీ మందు కాదు పురుగుల మందు..." చెప్పాడు ఆనందవర్ధనం.

కాదు కాదు ఆనందవర్ధనం ఆత్మ. ఆ తర్వాత ఆ శరీరం తేలికై, గాలిలోకి ఎగిరింది. తనకింక ఇహలోకంలో ఏ పాటూ లేదన్న ఆనందంతో!

ఆ ముగ్గురూ ఉలిక్కిపడ్డారు.

తెల్లారి పేపర్లో "పురుగులమందు సేవించి ముగ్గురు ఆత్మహత్య" అని పడింది.

●

## ఒకరికొకరు కావలసినవారం !


"నేనసలు నటిని కాలేను, వట్టి 'షోడాల్'నే అన్నారు. నా చిత్రాలు ఫ్లాప్ అయినప్పుడు దురదృష్టవంతురాలిని కనుక సినిమాల్లోకి తీసుకుంటే ఇక అంతేనన్నారు.



బాబీ డయోల్, అక్షయ్ ఖన్నా, సల్మాన్ ఖాన్, చివరికి అభిషేక్ బచ్చన్ —ఇలా అందరితో సంబంధాలున్నాయని రాసేశారు. కానీ కొందరు జర్నలిస్టులు మాత్రం నాకు పూర్తి వత్తాసు పలికారు. ప్రతిభ పట్ల నమ్మకం కలిగి ఉండమని ప్రోత్సహించారు. అదృష్టం తలుపుతట్టి దశ తిరుగుతుందని ధైర్యం చెప్పారు. వారికి నా కృతజ్ఞతలు. మీడియా, సెలెబ్రేటీస్ —ఒకరి కొకరు కావలసిన వారు —అందువల్ల నా బెడ్రూమ్‌లో ఏం జరుగుతుందో పరిశోధించాల్సిన అవసరం వారికి లేదు !" అంటుంది ఐశ్వర్యారాయ్. అది 'ఇండీసెంట్' అట !

## ఏం చేసినా తప్పేనా ?

"ప్రయివసీ" అంటే నా దోవన నన్ను బతకనీయడం. నా సొంత విషయాల



గురించి అబద్ధాలు రాయగూడదు. తెగ డబ్బు సంపాదించేస్తున్నానని ఓ రాసేస్తున్నారు ఇటీవల. ఓ ద్వీపాన్ని కొనేస్తున్నానని వదంతులు పుట్టించారు. ఆకాశమే హద్దు మరి ఇలాంటి వాటికి ! ఇది సరే ! నా అభిమానులతో కఠినంగా ప్రవర్తిస్తున్నానట. ఇది తాజా వార్త. ఏం జరిగిందో తెలీకుండా ఏదేదో పుట్టిస్తుంటారు. ఎవరైనా అమ్మాయితో మాట్లాడితే ఆ అమ్మాయికీ, నాకూ ఏదో ఉందంటారు. మాట్లాడకపోతే ఇక బెడిసిందంటారు. ఎవరైనా నాలోకి పరకాయ ప్రవేశం చేస్తే తెలుస్తాయి. నా ప్రాబ్లెమిటో !" అని కోపంగా అంటున్నాడు. 'బాద్షా' షారూఖ్‌ఖాన్, మరేమంటారో జనం ?